క్లుప్తంగా

కూలీల సంఖ్య పెంచాలి



కూలీలతో మాట్లాడుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి

లక్ష్మణచాంద: ఉపాధిహామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని డీఆర్డీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని వడ్యాల్ గ్రామంలో చేపడుతున్న ఉపాధి పనులను శనివారం పరిశీలించారు. ఏప్రిల్ మొదటి వారం నుంచి నూతన పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో గ్రామాల్లో ఆక్టివ్ జాబ్ కార్డులు ఉన్న కూలీలు పనులకు వచ్చేలాగా క్షేత్ర సహాయకులు చొరవ చూపాలన్నారు. డిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని అధికారులకు సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ఓటు హక్కుపై వారికి కల్పించారు. ఏపీవో ప్రమీల, టీఏలు దినేష్, భీమ్ తదితరులు ఉన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

దస్తురాబాద్: మండలంలోని దేవునిగూడేం గ్రామంలో ఉపాధి పనులను ఎంపీడీవో రమేశ్ పరిశీలించారు. ఎండల తీవ్రత కారణంగా కూలీలు ఉదయం 11 గంటలోపు పని పూర్తి చేయాలన్నారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వారికి అందుబాటులో ఉంచాలన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు ఉన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా తిరుపతి

నిర్మల్: సారంగాపూర్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఎంపీవో తిరుపతిరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో లక్ష్మీకాంతరావు తల్లి పరమపదించడంతో ఇన్‌చార్జి బాధ్యతలను ఎంపీవోకు అప్పగించారు. కాగా ఎంపీడీవో ఏప్రిల్ 14 వరకు సెలవుల్లో ఉంటారని, ఆయన తిరిగి విధుల్లో చేరేవరకు ఎంపీడీవో బాధ్యతలను నిర్వర్తించనున్నట్లు ఎంపీవో తిరుపతిరెడ్డి తెలిపారు.

పాఠశాల వార్షికోత్సవం



విన్యాసాలు ప్రదర్శిస్తున్న శిశు మందిర్ విద్యార్థులు

నిర్మల్‌ఖిల్లాగేట్: శ్రీ సరస్వతి శిశుమందిర్, బుధవారిపేట పాఠశాలల్లో 52వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు కార్యక్రమాలు అందరినీ అలరించాయి. వరుణ్ గంటి శ్రీనివాస్, చాట్ల మోహన్, నార్లపురం రవీందర్, పాఠశాల హెచ్ఎం గుంటూరు నరేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రమణ రాజీనామా



రమణ

నిర్మల్: బీఆర్ఎస్‌కు నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ రాజీనామా చేశారు. ఈమేరకు శనివారం తన రాజీనామా లేఖను పార్టీ అధినేత కేసీఆర్‌కు కొరియర్ ద్వారా పంపించారు. తన శ్రేయోభిలాషులు, మద్దతుదారుల సూచన మేరకు బీఆర్ఎస్‌కు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రెండు,మూడు రోజుల్లో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు నేతృత్వంలో తన మద్దతుదారులతో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు రమణ పేర్కొన్నారు.

ఘనంగా పల్లకి సేవ



పల్లకి సేవలో భక్తులు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవరకోట ఆలయంలో స్వామివారి పల్లకి ఊరేగింపును శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్, ఆలయ ధర్మకర్తలు , భక్తులు పాల్గొన్నారు.

బీఎల్వోలతో సమావేశం

ఖానాపూర్: ఎంపీడీవో కార్యాలయం సమావేశమందిరంలో తహసీల్దార్ శివరాజ్ ఆధ్వర్యంలో శనివారం బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఇందులో 12 బీ ఫాంలు అందజేయడంతోపాటు బీఎల్వోల యాప్ గురించి వివరించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదుతోపాటు బీఎల్‌వోల విధులు, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. డిప్యూటీ తహసీల్దార్ మంజుల, సూపర్‌వైజర్లు శ్రీలత, నిర్మల, తదితరులు ఉన్నారు.

తీగలు ఎత్తుకెళ్తున్నారు..!

- చేలల్లో చొరబడుతున్న దుండగులు
- రాత్రివేళలో వరుస చోరీలు
- నష్టపోతున్న రైతులు



తీగలు కత్తిరించిన దృశ్యం



బోరు మోటారు నుంచి స్టార్టర్ బాక్స్ వరకు వైర్‌ను కత్తిరించి ఎత్తుకెళ్లిన దృశ్యం

భైంసాటౌన్: పట్టణ శివారులోని వ్యవసాయ క్షేత్రాల్లో విద్యుత్ తీగలు, పరికరాలు చోరీకి గురవుతున్నాయి. రాత్రివేళల్లో గుర్తు తెలియని దుండగులు చేలల్లోని బోరు మోటార్లకు ఉన్న విద్యుత్ సరఫరా చేసే కేబుల్, సర్వీస్ తీగలను కత్తిరించుకెళ్తున్నారు. గతంలోనూ ఇలాంటి చోరీలు జరుగగా, తాజాగా శుక్రవారం రాత్రి సైతం పలువురు రైతులకు చెందిన పంటచేలల్లో విద్యుత్ కేబుల్, సర్వీస్ వైర్లు కత్తిరించుకెళ్లారు. పట్టణ శివారులోని కమలాపూర్ గుట్ట, పార్డి(బి) బైపాస్‌రోడ్, బాబుల్‌గాం మార్గంలోని వ్యవసాయ క్షేత్రాల్లో దాదాపు 50 మందికి చెందిన చేలల్లో కేబుల్ తీగలు, కాపర్ ఫ్యూజులు, స్టాటర్లు చోరీకి గురయ్యాయని రైతులు పేర్కొంటున్నారు. పంటలకు నీరు పారించేందుకు పగలు, రాత్రి తేడా లేకుండా కష్టపడుతున్న రైతులు కేబుల్ వైర్ల దొంగతనాలతో ఆర్థికంగానూ ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై గతంలో పోలీసులకు ఫిర్యాదు చేసినా దొంగతనాలు ఆగడం లేదని వాపోతున్నారు. ఒక్కొక్కరి చేలలో 10–20 మీటర్ల తీగలు ఎత్తుకెళ్తడంతో ప్రతిసారి రూ.వెయ్యి మొదలు రూ.1200 వరకు నష్టపోవాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నష్టపోతున్నాం



బాబుల్‌గాం మార్గంలో వ్యవసాయ క్షేత్రం ఉంది. రాత్రివేళ కేబుల్ దొంగిలిస్తున్నారు. తీగల నుంచి కాపర్ తీగలను వెలికి తీసి తుక్కు దుకాణాల్లో విక్రయిస్తుంటారు. ఇప్పటి వరకు చేనులో నాలుగు సార్లు కాపర్ వైరు, బోరు మోటారు తీగలు కత్తిరించుకెళ్లారు. ప్రతిసారి రూ.వెయ్యి నుంచి రూ.1200 వరకు నష్టపోతున్నాం.

– సంతోష్, యువ రైతు, భైంసా

గస్తీ పెంచాలి



శివారు ప్రాంతాల్లో వ్యవసాయ క్షేత్రాలు ఉండడంతోపాటు ఆయా మార్గాల్లో జనసంచారం తక్కువగా ఉంటుంది. రాత్రి సమయంలో దుండగులు చొరబడి తీగలు కత్తిరించుకెళ్తున్నారు. ఉదయం బోరు వేద్దామని వస్తే తీగలు కనిపించడం లేదు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయి. రైతులు నష్టపోతున్నారు. పోలీసులు గస్తీ పెంచి చోరీలు అరికట్టాలి. **– లింగన్న, రైతు, భైంసా**

శివారులోనే ఎక్కువ..

పట్టణంలోని కిసాన్‌గల్లి, నేతాజినగర్‌కు చెందిన రైతుల వ్యవసాయ క్షేత్రాలు భైంసా శివారులోని కమలాపూర్ గుట్ట, పార్డి(బి) బైపాస్‌రోడ్, బాబుల్ రోడ్ మార్గాల్లో ఉన్నాయి. రాత్రివేళల్లో ఇక్కడ జనసంచారం, పోలీస్ పెట్రోలింగ్ సైతం తక్కువగానే ఉంటుంది. దీంతో ఇదే అదనుగా కొందరు దుండగులు రాత్రివేళ వ్యవసాయ క్షేత్రాల్లో చొరబడి బోరు మోటార్ల తీగలు, సర్వీస్ వైర్లు, కాపర్ ఫ్యూజ్‌లు, స్టార్టర్ పరికరాలు ఎత్తుకెళ్తున్నారు. ఇలా దొంగిలించిన సామగ్రి, తీగలను తుక్కు దుకాణాల్లో, బోళ్లు, ఎలక్ట్రిక్ పరికరాల దుకాణాల్లో విక్రయిస్తున్నట్లు రైతులు అనుమానిస్తున్నారు. అసలే పంట నష్టాలతో ఆర్థికంగా నష్టపోతున్న రైతులకు వ్యవసాయ క్షేత్రాల్లో తీగలు, పరికరాలు సైతం దోచుకెళ్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. పోలీసులు ఆయా మార్గాల్లో రాత్రివేళల్లో గస్తీ పెంచి చోరీలను నియంత్రించాలని వారు కోరుతున్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



ఖానాపూర్: ప్రతిభకనబర్చిన విద్యార్థులతో కరాటే మాస్టర్



దస్తురాబాద్: గోల్డ్‌మెడల్‌తో హిమజ

ఖానాపూర్: జిల్లాకేంద్రంలో కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29న జరిగిన జిల్లాస్థాయి రెండో విడత కరాటే పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. కడెం మండలంలోని లింగాపూర్ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన సహిత (గోల్డ్‌మెడల్), ఝాన్సీ, శ్రీజ, మేఘన(బ్రౌన్‌మెడల్), ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన స్రవంతి (గోల్డ్ మెడల్), అనిత(సిల్వర్‌మెడల్), అనురాధ (బ్రౌన్ మెడల్), బీర్నంది జెడ్పీహెచ్‌కు చెందిన నాగచైతన్య(గోల్డ్‌మెడల్), శివకుమార్(బ్రౌన్‌మెడల్), బీర్నంది వాసు విద్యాలయానికి చెందిన అక్షర్(గోల్డ్‌మెడల్), గోసంపల్లె బ్రిలియంట్ పాఠశాలకు చెందిన యుక్తిగ(గోల్డ్‌మెడల్), శ్రావణ్, చరణ్(సిల్వర్‌మెడల్), సురక్షిత్(బ్రౌన్‌మెడల్), వాగ్దేవి డిగ్రీ కళాశాలకు చెందిన ప్రవళిక(సిల్వర్‌మెడల్) సాధించారని కరాటే మాస్టర్ మచ్చ మనోహర్ తెలిపారు. కాగా గోసంపల్లె గ్రామానికి చెందిన చిన్నారి శాన్విక కరాటేలో స్వర్ణంతో పాటు కుమితేలో రజత పతకాలు సాధించారని తల్లిదండ్రులు సోని–శివరామకృష్ణ తెలిపారు. మస్కాపూర్ జెడ్పీఎస్ఎస్‌కు చెందిన అర్చన (గోల్డ్ మెడల్), తుబజర, గౌతమిలు సిల్వర్ మెడల్స్ సాధించారని ఇన్‌చార్జి హెచ్ఎం బోనగిరి నరేందర్ తెలిపారు.

దస్తురాబాద్: కరాటే పోటీల్లో స్థానిక కేజీబీవీ విద్యార్థిని హిమజ గోల్డ్‌మెడల్ సాధించినట్లు ఎస్వో తిరుమల, వ్యాయామ ఉపాధ్యాయురాలు రాధ తెలిపారు. ఈ పోటీల్లో ఆమె ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించడంపై తల్లిదండ్రులు వెంకటేశ్–నీరజ, ఉపాధ్యాయులు, కరాటే కోచ్‌లు ఎండీ ఆరిఫ్‌ఖాన్, నారాయణ హర్షం వ్యక్తం చేశారు.

ప్రజల శ్రేయస్సు కోసమే పోలీసులు



మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

భైంసారూరల్: ప్రజల శ్రేయస్సు కోసమే పోలీసులు పనిచేస్తున్నారని భైంసారూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చింతల్‌బోరి గ్రామంలో శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఆయా వీధుల్లో ఇంటింటికీ వెళ్లి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. గ్రామంలో సరైన వాహన పత్రాలులేని 92 బైక్‌లు, 4 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. భైంసారూరల్, కుంటాల ఎస్సైలు శ్రీకాంత్, రజినికాంత్, పోలీసులు, గ్రామస్తులు ఉన్నారు.

కుల సంఘాల అభివృద్ధికి కృషి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఖానాపూర్: కుల సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. పట్టణంలోని విద్యానగర్ కాలనీలో శనివారం గాయత్రి బ్రాహ్మణసంఘ భవనం ప్రారంభోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. సంఘ అభివృద్ధికి తనవంతుగా కృషిచేస్తానన్నారు. అనంతరం ఆయన్ను సభ్యులు సన్మానించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో మాజీ మంత్రి వేణుగోపాలాచారి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్, మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, నాయకులు కావలి సంతోష్, దయానంద్, షబ్బీర్‌పాషా, నిమ్మల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ గ్రామానికి చెందిన మండల కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ మజీద్ కూతురికి ఇటీవల శస్త్ర చికిత్స జరిగింది. విషయం తెలుసుకుని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు శనివారం మజీద్ ఇంటికెళ్లి పరామర్శించారు. అంతకుముందు పట్టణంలోని సీఎం రావు ఫంక్షన్‌హాల్‌లో జానపద సింగర్ రాజేందర్–నిఖిత వివాహ వేడుకకు ఎమ్మెల్యే హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, వైస్‌చైర్మన్ సంతోష్, కాంగ్రెస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు దయానంద్, షబ్బీర్‌పాషా, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేశ్ ఉన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల ధర్నా



ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిర్మల్‌ఖిల్లాగేట్: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా కేంద్రంలోని బీజేపీ సర్కారు ఏఐసీసీ కార్యాలయానికి ఐటీ నోటీసులు పంపడాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. జిల్లాకేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, నాయకులతో కలిసి బైక్ ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వచ్చారు. ధర్నా చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి, మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం శ్రీహరిరావు మాట్లాడుతూ ఎన్నికల్లో బీజేపీ.. సీబీఐ, ఈడీ, ఇన్‌కమ్ ట్యాక్స్ శాఖలను వాడుకుంటూ కాంగ్రెస్‌ని అణగదొక్కేందుకు యత్నిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విరాళం అందజేత

తానూరు: బాసరలో మున్నూరుకాపు భవనం స్థలం కొనుగోళ్లు చేసేందుకు తానూరు మండలంలోని మహాలింగి మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం విరాళాలు అందజేశారు. సంఘం తాలుకా అధ్యక్షుడు రోళ్ల రమేశ్‌కు ఆ గ్రామ సభ్యులు రూ.లక్షా వెయ్యి, అదే గ్రామానికి చెందిన పోశెట్టి తనవంతుగా రూ.21 వేలను అందజేశారు. అధ్యక్షుడు సాయినాథ్, ఉపాధ్యక్షుడు గణపతి, నాయకులు బాలాపురం దత్తు, హన్మాండ్లు, పోశెట్టి, ధర్మన్న, భోజన్న, చిన్నన్న, గంగాధర్ తదితరులు ఉన్నారు.

రేపు వైస్ ఎంపీపీపై అవిశ్వాస సమావేశం

నిర్మల్: సారంగపూర్ వైస్ ఎంపీపీ పతాని రాధపై పెట్టిన అవిశ్వాస తీర్మాన నేపథ్యంలో ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీవో తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీటీసీలు బలనిరూపణ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

రేఖానాయక్‌ని కలిసిన ఎంపీ అభ్యర్థి సుగుణ



ఖానాపూర్: మాజీ ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సుగుణ



నిర్మల్‌లో సుగుణకు స్వీట్ తినిపిస్తున్న శ్రీహరిరావు

ఖానాపూర్: ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ శనివారం ఖానాపూర్‌లో మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో కలిసి సుగుణ మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా రేఖానాయక్ మాట్లాడుతూ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సమష్టిగా కృషిచేయాలన్నారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేశ్, మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, పార్టీ మండల, పట్టణ అధ్యక్షుడు దయానంద్, నిమ్మల రమేశ్ తదితరులు ఉన్నారు.

నిర్మల్‌లో..

నిర్మల్‌ఖిల్లాగేట్: నిర్మల్‌లోని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావుని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సుగుణకు స్వీట్ తినిపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసి సుగుణను గెలిపించుకుంటామని శ్రీహరిరావు తెలిపారు.

ముమ్మర తనిఖీలు



చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు చేస్తున్న సిబ్బంది

ఖానాపూర్: మండలంలోని బాదనకుర్తి చెక్‌పోస్ట్ వద్ద ఎస్ఎస్‌టీ టీం ఆధ్వర్యంలో అధికారులు శనివారం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ దృష్టిలో పెట్టుకుని రోడ్డుపై వచ్చి వెళ్లే వాహనాలను ఆపి తనిఖీలు చేశారు. ప్రజలు ఎవరూ నిబంధనలకు విరుద్ధంగా డబ్బును తరలించొద్దని హెచ్చరించారు. టీం సభ్యులు మదన్‌మోహన్‌గౌడ్, భోజన్న, కార్తీక్, రవి, తదితరులు ఉన్నారు.

సమయపాలన పాటించాలి

ఖానాపూర్: అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించాలని సూపర్‌వైజర్ శ్రీలత అన్నారు. పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లతో శనివారం నిర్వహించిన సెక్టార్ సమావేశంలో మాట్లాడారు. కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఎత్తు, బరువు చూడాలన్నారు. అన్ని రకాల రిజిష్టర్‌లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు.

ముగిసిన ‘పది’ పరీక్షలు



కల్లూర్ కస్తూరిబా పాఠశాలలో విద్యార్థుల సంబరాలు

కుంటాల: పదో తరగతి పరీక్షలు శనివారంతో ముగిశాయి. కుంటాల ఆదర్శ పాఠశాలలో 197 మంది విద్యార్థులకుగాను ఒకరు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఎ.రాజేశ్వర్, డీవోఆర్ రాజేశ్వర్ తెలిపారు. కల్లూర్ కేజీబీవీలో విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. ఎస్‌వో సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: వడ్యాల్ పరీక్ష కేంద్రంలో 138 మంది విద్యార్థులకు గాను 138 విద్యార్థులు హాజరుకాగా, లక్ష్మణచాందలో 199 మంది పరీక్షకు హాజరయ్యారు. సీఎస్‌లు ఈశ్వర్, గోపాల్‌రెడ్డి, డీవోలు విజయభాస్కర్, నాగేష్ ఉన్నారు.

తానూరు: మండలంలోని ఎల్వి ,తానూరు ,భోసి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో మొత్తం 411 మంది ఉండగా అందులో ఒకరు గైర్హాజరయ్యారు. 410 మంది పరీక్షకు హాజరైనట్లు ఎంఈవో సుభాష్ తెలిపారు. శనివారం పరీక్ష ముగియడంతో కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు ఇంటి బాట పట్టారు.

ఖానాపూర్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు బాలికల ఉన్నత పాఠశాల, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో జరిగిన పరీక్షల్లో 683 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి నిఘాను ఏర్పాటుచేశారు.

తెలంగాణ ఉద్యమకారుల సమావేశం

కుభీర్: మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో నాడు ఉద్యమంలో పాల్గొన్న ముథోల్ నియోజకవర్గ ఉద్యమకారుల పోరాటాలను వక్తలు వివరించారు. రచయిత కదారి దశరథ్, నాటి టీజేఏసీ అధ్యక్షుడు వడ్నం నాగేశ్, తెలంగాణ మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు పిరాజి, సభ్యులు పి.విజయ్, రాజన్న, పర్వత్‌వార్ శ్యాం, ఏశాల దత్తాత్రి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యుడిగా శ్యాంసుందర్

లోకేశ్వరం: ముథోల్ బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యుడిగా జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్‌ను నియమించారు. తనను నియమించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు శనివారం కృతజ్ఞతలు తెలిపారు.

రైతు విగ్రహ ఆవిష్కరణకు రావాలని ఆహ్వానం

కుంటాల: కుంటాల మున్నూరు కాపు సంఘ భవన ఆవరణలో సోమవారం రైతు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, నారాయణరావుపటేల్, జెడ్పీ వైస్ చైర్మన్ సాగరాబాయి రాజన్నలకు సంఘ సభ్యులు శనివారం ఆహ్వానపత్రిక అందజేశారు. సంఘం అధ్యక్షుడు తోట రాఘవేందర్, సభ్యులు జుట్టు మహేందర్, వెంకటేశ్, సోమకిషన్, పిస గజ్జారాం, జక్కుల గజేందర్, సట్ల వినోద్, అనిల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ మండల కార్యవర్గం



శ్రీనివాస్‌రెడ్డి

మామడ: కాంగ్రెస్ మండల కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా భుజంగ్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నల్ల లింగారెడ్డి, ఉపాధ్యక్షులుగా సల్కం శేఖర్, ఎస్‌కె ఖలీల్, కోశాధికారిగా కమలాకర్‌రావు, జాయింట్ సెక్రెటరీగా రెడ్డి నర్సారెడ్డి, సభ్యులుగా కరుణాకర్‌రెడ్డి, అబ్దుల్ అజాం, రామారావు, దశరథ్, సంతోష్ ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావుకు శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి(కే) గ్రామ కాంగ్రెస్ కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు ఒడ్నాల రాజేశ్వర్ తెలిపారు. అధ్యక్షుడిగా కె.రమేశ్, ఉపాధ్యక్షుడిగా పి.సాగర్, కార్యదర్శిగా సీహెచ్ నర్సయ్య, సంయుక్త కార్యదర్శిగా జి.శ్రీనివాస్, కోశాధికారిగా మోహన్‌రెడ్డి ఎన్నికయ్యారు. పీచర గ్రామ అధ్యక్షుడిగా తిప్పని రాజేశ్వర్, సెక్రెటరీగా రమణ, కోశాధికారిగా రాజు ఎన్నికయ్యారు. నాయకులు మల్లేశ్వర్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం

నిర్మల్‌ఖిల్లాగేట్: నిర్మల్ సీఎస్ఐ చర్చిలో చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా సభ్యులు శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రెవరెండ్ ఎస్ సునీల్‌కుమార్, జన్ను అనిల్, కె.ప్రణీత్, బి.తేజరావు, విజయ్ జన్ను, ఆశ్రిత హనీ, డి.ప్రసాద్, దేవదాస్, జన్ను శిల్పా, ప్రశాంత్, గొర్రె ప్రభు చరణ్, పి.విశాల్, పి.వికాస్, దాస మనోహర్, కె.అభిలాష్, ముత్యం, పి.ఎడ్వర్డ్ సుందర్ రాజ్, జన్ను సునీల్, రమ్య డేవిడ్ రక్తదానం చేశారు.

సన్మానం

నిర్మల్‌టౌన్: నిర్మల్ మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ డీఆర్సీలో ఆటోలు, ట్రాక్టర్ల ద్వారా పొడి చెత్తను అధికంగా సేకరించిన డ్రైవర్లను గ్రీన్‌క్రాప్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవదాస్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ ఎండీ అజారుద్దీన్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నిర్మల్‌ఖిల్లాగేట్: పట్టణంలోని బంగల్‌పేట్, టౌన్ టు ఫీడర్, ఏబీ స్విచ్ మెయింటెనెన్స్ కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో కలుగుతుందని ఏడీఈ రవి ఓ ప్రకటనలో తెలిపారు. బుధవార్‌పేట్, బాగులవాడ, చిక్కడపల్లి, పాన్‌గల్లి, మోచిగల్లి, కబూతర్ కమాన్, గాంధీనగర్, కాలానగర్, ప్రియదర్శినినగర్ ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి 10 గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

6న మండల సర్వసభ్య సమావేశం

ఖానాపూర్: ఎంపీడీవో కార్యాలయ సమావేశమందిరంలో ఏప్రిల్ 6న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సునీత ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

శివాలయ నూతన కమిటీ

కుంటాల: మండలంలోని ఓలా శివాలయ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మ్యాదరి గణపతి, కార్యదర్శిగా తుమ్మల రాజ్ కుమార్, కోశాధికారిగా కట్ట రవి ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని గ్రామస్తులు సన్మానించారు.